అమ్మరూపం.. దేదీప్యం

దసరా నవరాత్రులు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని మండపాల్లో కొలువైన అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది.
– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


దుర్గాదేవి అలంకరణలో విజయదుర్గా మాతా


బీఎన్‌రెడ్డినగర్ ఎస్‌కేడీనగర్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి


కర్మన్‌ఘాట్ క్రాంతిక్లబ్‌లో పూజలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పెద్దతోట వాగాప్రి దుర్గామాత మండపంలో..




శ్రీదుర్గాదేవి అలంకరణలో జయదుర్గా మాతా


భూలక్ష్మి బస్తీ మండపంలో పూజల్లో మడిగెల విజయ్‌భాస్కర్‌రెడ్డి


మూసారంబాగ్‌లో..


కొత్తపేటలో అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్


నాగోలులో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్


చంపాపేట మాధవనగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలు నిర్వహించిన శ్రీనివాసరావు



ఓల్డ్‌మలక్‌పేట శ్రీపోచమ్మ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న శంకర్ ముదిరాజ్


దుర్గామాత అలంకరణలో హయత్‌నగర్ వినాయకనగర్ కాలనీలోని కనకదుర్గాదేవి


మలక్‌పేట హరిహర క్షేత్రంలో నాటక ప్రదర్శన


నాగోలు శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి అలంకరణలో


మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

ఆర్‌కేపురం డివిజన్‌లో సభ్యత్వ నమోదు

దిల్‌సుఖ్‌నగర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశం అభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర గీతా సెల్ కోకన్వీనర్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్‌కేపురం డివిజన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా బీబీఆర్. వేణు మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక సభ్యత్వ నమోదు కలిగిన పార్టీ బీజేపీ అని, సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తోందన్నారు.

వైభవంగా మాతాకీచౌకీ

సైదాబాద్: బీజేపీ నాయకుడు చీకోటి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మాతాకీచౌకీ జాగరణ్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఐఎస్‌సదన డివిజన్ పరిధి వినయ్‌నగర్ కాలనీలోని శ్రీవిజయ వినాయక దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీలు రఘునందన్, కొండా విశ్వేశ్వరరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. జాగరణ్‌లో పాల్గొన్న సినీ నటుడు తనికెళ్ల భరణి భజన గీతాలు ఆలపించి అలరించారు.

చిన్నారులు క్రీడల్లో రాణించాలి

దిల్‌సుఖ్‌నగర్: చిన్నారులు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో బాక్స్ క్రికెట్(డీజే) స్పోర్ట్స్‌హబ్)ను గురువారం ఆయన బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా క్రికెట్ కోచ్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రవణ్, అశోక్, శశియాదవ్, శివ, విప్లవ్, సాయి పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గత 10 ఏళ్లలో కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిని బయటపెట్టడంలో చైర్మన్‌కు అండగా ఉంటామన్నారు. చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ.. ఈ నెల 18న కార్పొరేషన్ మేనేజ్‌మెంట్ మీటింగ్ పెడుతున్నామని అందులో కార్పొరేషన్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, ప్రభాకర్, చారి, రవీందర్, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

చాదర్‌ఘాట్: గ్యాస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీయుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడి వారి సిబ్బందితో పార్టీ కార్యాలయంలో ఈకేవైసీ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశామని దాదాపు 600 మంది వినియోగదారులకు ఈకేవైసీ నమోదు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీనివాస్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో 'రామయ్య' ప్రభంజనం

సాక్షి, సిటీబ్యూరో: ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో రామయ్య కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సిరికొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. డీఎస్సీ ఫలితాల్లో రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన వారిలో 60 శాతం మంది రామయ్య కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన వారేనని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో పాటు సంస్థ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సైదాబాద్: రాజకీయ జీవితంలో అధికారంలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి అన్నారు. గురువారం సైదాబాద్ రెడ్డిబస్తీలోని స్వర్ణలతారెడ్డి నివాసంలో ఆమె జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, నందు, ఆర్.రమేష్, పరమేష్, పవన్, మధు, శ్రీరాం, రమేష్, శ్రీరాం, మల్లేష్ పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న 8 మంది అరెస్టు

నాగోలు: ఓ అపార్ట్‌మెంట్‌లో పేకాట ఆడుతున్న పలువురిని అరెస్టు చేశారు. నాగోలు పోలీసుల వివరాల ప్రకారం.. నాగోలు మమతనగర్ కాలనీలో లక్ష్మీప్రైడ్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెంబర్ 301లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 8 మందిని అరెస్టు చేసి రూ.79,250 నగదు, 9 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

తప్పిపోయిన బాలిక చేరదీత

నాగోలు: ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తప్పిపోయిన చెవిటి, మూగ బాలికను ఎల్‌బీనగర్ పోలీసులు చేరదీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల వివరాల ప్రకారం. ఎల్‌బీనగర్ బిలాల్ మసీదు సమీపంలో ఉండే వైష్ణవి కూతురు వేదవల్లి(11) గురువారం ఉదయం11 సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఎల్‌బీనగర్ ఎస్‌ఐ మల్లయ్య ఇతర సిబ్బంది కాలనీలోని సీసీ కెమెరాలను పరిశీలించి సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో ఎస్‌బీహెచ్ కాలనీలో బాలికను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం సువర్ణ పుష్పార్చన, బాలభోగ నివేదన, ఉత్సవ మూర్తులకు అభిషేకం, హయగ్రీవ హోమం, సూర్యప్రభ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మాధికారి జయశంకర్ బాలగోపాల్, ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, వైస్ చైర్మన్లు జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్‌లో..

చింతలకుంట జనప్రియహోమ్స్‌లోని గోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీవారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీ.వీ.నర్సింహారావు, కార్యదర్శి కే.మహేష్‌బాబు, సోమ పవన్‌గుప్తా పాల్గొన్నారు.


జనప్రియహోమ్స్‌లోని దేవాలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలి

హస్తినాపురం: నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయిప్రకాశ్‌నగర్ కాలనీ నూతన ఆర్చి, కాలనీలోని సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆండోజు సత్యంచారి, మధుసూదన్‌రెడ్డి, రవి ముదిరాజ్, చీర శ్రీనివాస్, సదానంద్‌రెడ్డి, రాఘవేందర్, రామక్రిష్ణ, ప్రవీన్‌కుమార్, రాజశేఖర్‌రావు, నరోత్తం గుప్తా పాల్గొన్నారు.


ఆర్చిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు..

- టమోటా రూ.51, వంకాయ రూ.40, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.40, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.35, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.45, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.28, సొరకాయ రూ19, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.60, అర్వి రూ.37, మునగ రూ.75, చిలుకడ దుంప రూ.55, బీట్‌రూట్ రూ.23, కీర రూ.21, బీన్స్ రూ.105, క్యాప్సికమ్ రూ.70.
- ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

బాలికను వేధించిన యువకుడి రిమాండ్


సంతోష్

లింగోజిగూడ: మైనర్ బాలికను వేధించిన ఓ యువకుడిని రిమాండ్‌కు తరలించిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. హయత్‌నగర్, బంజారాకాలనీకి చెందిన కొర్రా సంతోష్(20) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సంతోష్ ఇంటిపక్కనే ఉండే మైనర్ బాలికను గత కొన్ని రోజులుగా ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నాడు. విషయం తెలిసిన బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంతోషను గురువారం రిమాండ్‌కు తరలించారు.

పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్‌పేట: శానిటేషన్ జవాన్లు, ఎస్‌ఎఫ్‌ఏలు పనితీరు మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బలాల హెచ్చరించారు. సర్కిల్–6 డిప్యూటీ కమిషనర్ జయంత్, ఏఎంహెచ్‌ఓ అనురాధా, శానిటేషన్, రాంకీ సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో పారిశుద్ధ్య సమస్యలపై సమీక్షించారు. చెత్తకుప్పలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తరలించాలని ఆదేశించారు. పరిశుభ్రతలో మలక్‌పేటను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు రాకుండా పనితనం మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సయ్యద్ మినాజుద్దీన్, అబ్దుల్ సలామ్ షాహిద్, శానిటేషన్ సూపర్‌వైజర్ గోవిందరెడ్డి, నాయకులు షఫీయుద్దీన్, అక్బర్, జవాన్లు, ఎస్‌ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

విద్యకు వయసు అడ్డుకాదు

చంచల్‌గూడ: కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు నానుడికి మాతంగి వీరస్వామి చక్కని ఉదాహరణ అని చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబు శివకుమార్‌గౌడ్ అన్నారు. జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజీ ఐజీ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మాతంగి వీరస్వామి ఇటీవల కాకతీయ యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందాడు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న వీరస్వామిని శివకుమార్‌గౌడ్ కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ మహబూబాబాద్ జిల్లాకు చెందిన వీరస్వామి విద్యకు వయస్సు అడ్డుకాదని నిరూపించాడన్నారు.


వీరయ్యను సత్కరిస్తున్న శివకుమార్‌గౌడ్

బతుకమ్మ సందడి

ఎల్‌బీనగర్, మలక్‌పేట పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఓ చోటకు చేర్చి బతుకమ్మ పాటలతో ఆడిపాడి సందడి చేశారు.
– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్లబృందం


ఆర్‌కేపురంలో..


ఐఎస్‌సదన్‌లో బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ శ్వేతమధుకర్‌రెడ్డి




అల్కాపురిలో బతుకమ్మ ఆడుతున్న దేప సురేఖ భాస్కర్‌రెడ్డి


వనస్థలిపురం జనప్రియ హోమ్స్‌లో బతుకమ్మ వేడుకలో మహిళలు


రాజప్పనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


హయత్‌నగర్ కుంట్లూర్ కాలనీలో..
